కేపీహెచ్‌బీలో ఆధ్యాత్మిక శోభ

ముస్తాబైన విజయగణపతి ఆలయం
నేటి నుంచి శంకర జయంతి ఉత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆది శంకరాచార్యుల జయంతి మహోత్సవాలకు కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్ విజయ గణపతి ఆలయ ప్రాంగణం ముస్తాబైంది. ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జగద్గురు ఆదిశంకరాచార్య భక్త మండలి ఆధ్వర్యంలో పదో వార్షికోత్సవ వేడుకలను నేటి నుంచి వచ్చే నెల 2వరకు నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు కట్టా శేఖర్‌రెడ్డి తెలిపారు.

విజయగణపతి ఆలయంలో శంకర జయంతి

ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలను ఏ ఒక్క కాలనీకో పరిమితం చేయకుండా పదేళ్లుగా అన్నీ కాలనీల్లోని ఆలయాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. శంకరజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని యేటా కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఉత్సవ మూర్తిని గజవాహనంపై ఊరేగిస్తారు. పోయిన సంవత్సరం మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేడుకలు నిర్వహించగా.. ఈ ఏడాది తొమ్మిదోఫేజ్‌లోని విజయ గణపతి ఆలయంలో నిర్వహిస్తున్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

రోజు వారీగా కార్యక్రమాలు..

- 28న సాయంత్రం 5 గంటలకు వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఉత్సవమూర్తితో శోభాయాత్ర. 6.30 గంటలకు కాశీవాసులు సంపూర్ణానందగిరి స్వామీజీ అమృత ప్రవచనం.
- 29న సా.5.30నుంచి6.15గంటల వరకు భాస్కర డ్యాన్స్ అకాడమీసాత్విక సాంస్కృతిక కార్యక్రమాలు.
- 30న సా.5.30 నుంచి 6.15 గంటల వరకు తాండవ కూచిపూడి నాట్యాలయం మనోజ్‌రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన.
- మే1న సా.5.30 నుంచి 6.15 గంటల వరకు తొమ్మిదోఫేజ్ విజయ గణపతి భక్తమండలి వారిచే శంకరాచార్య విరచిత సౌందర్య లహరి పారాయణం.
- ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు శివానంద లహరి స్తోత్రంపై పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు ప్రవచనం.
- చివరిరోజు మే 2న ఉదయం 7 గంటలకు కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని సిద్ధి వినాయక ఆలయంలో వేదపండితులచే ఆదిశంకరభగవత్పాదుల వారి అభిషేకం. 10 గంటలకు జగద్గురు వైభవంపై గీతా ప్రచారకులు డా.రామ్‌సింగ్, 11 గంటలకు కిరణ్మయి సందేశాలు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన ఉంటుంది.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాల్లో ఎక్కువ మంది భక్తులను భాగస్వామ్యం చేసే ప్రయత్నం చేస్తున్నాం. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సహకారంతో యేటా ఒక్కో కాలనీలోని ఆలయ ప్రాంగణంలో శంకర జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. శంకర జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.



- కట్టా శేఖర్‌రెడ్డి, జగద్గురు ఆదిశంకరాచార్య భక్తమండలి నిర్వాహకుడు

నేడు జీహెచ్ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు, ఇతర సమస్యలేమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

పార్కులో 'మంకీబార్' పునరుద్ధరించండి


వ్యాయామ పరికరం 'మంకీ బార్'

అల్లాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ సున్నం చెరువు పరిసరాల్లోని 'రాక్‌గార్డెన్' పార్కులో మంకీబార్‌ను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. పార్కులో ఓపెన్‌జిమ్, కొత్తగా మొక్కల ప్లాంటేషన్, చిన్నపిల్లలు ఆడుకునేందుకు టాట్-లాట్‌ను ఏర్పాటుచేశారు. వాటిని ఏర్పాటు చేసే క్రమంలో 'మంకీబార్' అనే పరికరాన్ని తొలగించారని, అది చిన్న పిల్లల వ్యాయామానికి బాగా ఉపయోగపడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు గాయత్రినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు స్పందించి మంకీబార్‌ను పునరుద్ధరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాన్ని ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్ అన్నారు. రాందేవ్‌రావు హాస్పిటల్‌లో ఆదివారం పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రమేశ్ ప్రారంభించారు. సుమారు 2,400 మందికి రూ.35వేలు విలువ చేసే పరీక్షలు, స్కానింగ్‌లు ఉచితంగా చేశామని ఆస్పత్రి సీఈవో డా.యోబు తెలిపారు. కార్యక్రమంలో రవికుమార్‌యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, ప్రీతం రెడ్డి, శేరి సతీశ్‌రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విజిత్ వర్మ, రఘునాథబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా మారిందని కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం కూకట్‌పల్లిలోని 17మంది లబ్ధిదారులకు రూ.7.20లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మేకల రమేశ్, గోవింద్‌గౌడ్, వాసు, మల్లేశ్‌యాదవ్, రాజుయాదవ్, రమణ, నరేందర్ పాల్గొన్నారు.


మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ నేతలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ప్రధాని మోదీ మన్‌కీబాత్ ద్వారా ఇచ్చిన సందేశాన్ని బీజేపీ శ్రేణులు ఆదివారం వీక్షించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ బలమైన సందేశం ఇచ్చారని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, అర్మనపల్లి సూర్యారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేశ్, బీజేపీ నాయకులు పాపారావు, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, శంకర్‌రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.


వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా యోగా చేస్తున్న సిబ్బంది

యోగా.. భలేగా!

హైదర్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎంఎల్ఎన్ గార్డెన్స్‌లో నిర్మల్ సదన్ జ్యోతి మందిర్ యోగా కేంద్రం పదో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యోగా సదన్ ఫౌండర్ నరేంద్రబంధు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యోగాతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని నరేంద్రబంధు అన్నారు. ప్రతి రోజూ యోగాకు కొంత సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సంఘీభావ ర్యాలీలో వాకర్స్ అండ్ యోగా సభ్యులు

ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య

హైదర్‌నగర్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ ఆదివారం వివేకానందనగర్‌లో కొవ్వొత్తి వెలిగించి నివాళులర్పించారు. అనంతరం స్థానికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 26మందిని పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

- పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా హైదర్‌నగర్ వర్టెక్స్ ప్రైమ్ నివాసితులు ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వర్టెక్స్ ప్రైమ్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నూక కిషోర్, వసవ్య యాగతి, 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సిటీ: పహల్గాంలో పాక్ ఉగ్రవాదుల నరమేధానికి నిరసనగా కైతలాపూర్ శ్రీరామ్ కాలనీ సంక్షేమసంఘం కార్యదర్శి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాలనీ వాసులు పెద్దసంఖ్యలో పాల్గొని దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు.

కేపీహెచ్‌బీకాలనీ: టూరిస్టులపై ఉగ్రవాదులు దాడిచేసి చంపేయడం బాధాకరమని, వెంటనే వారిని శిక్షించాలని కేపీహెచ్‌బీ వాకర్స్ అండ్ యోగా వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరు వేణుగోపాల్ చౌదరి డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులకు సంఘీభావంగా వాకర్స్ అండ్ యోగా, ఐదో ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కేపీహెచ్‌బీలో ర్యాలీ నిర్వహించారు. జగన్‌గురుజీ, నరసింగరావు పాల్గొన్నారు.


అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


కేపీహెచ్‌బీ కాలనీ: జెండా ఊపి బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

వరంగల్ సభకు తరలిన గులాబీ దండు

కూకట్‌పల్లి, అల్లాపూర్, కేపీహెచ్‌బీ కాలనీ, ఓల్డుబోయినపల్లి, హైదర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదిలింది. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలతో కూకట్‌పల్లి, అల్లాపూర్, కేపీహెచ్‌బీ కాలనీ, ఓల్డుబోయినపల్లి, హైదర్‌నగర్ కాలనీలు మారుమోగాయి. బస్సులు, కార్లు, ప్రైవేట్ వాహనాల్లో బీఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మూసాపేట మాజీకార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌లు బీఆర్ఎస్ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, జనరల్ సెక్రెటరీ పిల్లి తిరుపతి, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, మాధవరం రోజాదేవి బీఆర్ఎస్ ఆల్విన్‌కాలనీ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


హైదర్‌నగర్: కేసీఆర్ పేరు ఆకారంలో కూర్చున్న బీఆర్ఎస్ శ్రేణులు


వరంగల్ సభలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

సభకు హాజరైన ఎమ్మెల్యే కృష్ణారావు

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎల్కతుర్తి సభకు హాజరయ్యారు.


ఓల్డుబోయినపల్లి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగుర వేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బస్సులో వెళుతున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, పార్టీ నాయకులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 15, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 75, క్యారెట్ 21, గోబిపువ్వు 18, దొండకాయ 18, చిక్కుడు కాయ 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 19, క్యాప్సికం 50, ఆలుగడ్డ 27, కీర 31, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 15, కంద 85, ఉల్లిపొరక 23, ఉల్లిగడ్డ 18, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 60, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 18, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని కూకట్‌పల్లి కార్యాలయంలో మేడే గోడ పత్రికను మండల కార్యదర్శి కృష్ణ ఆదివారం ఆవిష్కరించారు. - హైదర్‌నగర్, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అల్లాపూర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి కారణంగా ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందిన ఘటన శనివారం అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ డివిజన్‌లోని మెహ్రాజ్‌నగర్‌కు చెందిన షేక్‌ఖాదర్(40) కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నాడు. శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులందరూ భోజనం చేస్తుండగా ఖాదర్ విశ్రాంతి తీసుకునేందుకు వేరే గదిలోకి వెళ్లాడు. సాయంత్రం 5 గంటల సమయంలో తల్లి హలీమాబీ ఖాదర్ నిద్రిస్తున్న గదిలోకి వెళ్లి చూడగా చున్నీతో సీలింగుకు ఉరివేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఖాదర్‌ని నిజాం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఖాదర్ మృతిపై తనకు ఎలాంటి అనుమానం లేదని ఆయన తండ్రి షేక్ పాష పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు


వాహనదారుడికి మద్యం పరీక్ష నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వారం క్రమం తప్పకుండా ఎంపిక చేసిన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేస్తున్నారు. శనివారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఏకంగా 300 మందిపై కేసులు నమోదయ్యాయి. 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 35 మంది, ఆర్‌సీ పురం పీఎస్ పరిధిలో 21, అల్వాల్ పీఎస్ పరిధిలో 30, షాద్‌నగర్ పీఎస్ పరిధిలో 31, మేడ్చల్ పీఎస్ పరిధిలో 27, జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 25, శంషాబాద్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 23 మంది చొప్పున మొత్తం 300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. 231 ద్విచక్రవాహనాలు, 8 త్రీవీలర్, 58 ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాలు ఉన్నాయని, వారందరినీ కోర్టులో హాజరుపర్చినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే పదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని పోలీసులు హెచ్చరించారు.

సారూ.. మట్టి కుప్పలు తొలగించరూ..!





కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): నెక్సస్ మాల్ చౌరస్తా నుంచి కేపీహెచ్‌బీ ఐదోఫేజ్ డీమార్ట్ వరకు ఇటీవల రోడ్డు వేసిన అధికారులు మట్టి కుప్పలను తొలగించడం మరిచారు. భాగ్యనగర్ గ్యాస్ పైపులైన్ కోసం తవ్విన చోట వారం క్రితం రోడ్డు వేశారు. రోడ్డు నిర్మించేటప్పుడు తవ్విన రాళ్లు, మట్టి కుప్పలను నేటికీ తొలగించలేదు. దీంతో రాకపోకలకు వాహనదారులు, బాటసారులు ఇబ్బంది పడుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు చొరవ తీసుకొని వాటిని తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

'పది' విద్యార్థులకు కార్పొరేట్ గాలం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక ఫలితాలు ఇంకా వెలువడనేలేదు. అప్పుడే మేడ్చల్ జిల్లాలోని కార్పొరేట్ జూనియర్ కళాశాలలు పదో తరగతి విద్యార్థులకు గాలం వేయడం ప్రారంభించాయి. సీటు రిజర్వేషన్ పేరుతో మాయమాటలు చెబుతూ ముందే వచ్చి ఫీజు అడ్వాన్స్ చెల్లించినట్లయితే ఫీజులో 20శాతం రాయితీ ఇస్తామంటూ పలు కళాశాల యాజమాన్యాలు ఆఫర్లు ఇస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు కళాశాలల నుంచి రోజూ ఫోన్లు వస్తుండడంతో వారు అయోమయానికి గురవుతున్నారు. అన్ని కాలేజీలో ఫీజులు బేరీజు వేసుకున్న తల్లిదండ్రులు తక్కువ ఫీజు ఉన్న కార్పొరేటర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు మొగ్గు చూపుతున్నారు.



అడ్మిషన్‌కు ఐదువేల కమీషన్..

మేడ్చల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాసిన వారు వేల సంఖ్యలో ఉన్నారు. విద్యార్థులను వారివారి కళాశాలలో చేర్పించేందుకు అందులో పనిచేసే లెక్చరర్లు, సిబ్బందికి యాజమాన్యం ఓ ఆఫర్ ప్రకటించింది. ఒక్కో విద్యార్థిపై రూ.5వేల నుంచి రూ.10వేల కమీషన్ అందిస్తున్నట్టు సమాచారం. కమీషన్‌ల మీద ఆశతో సిబ్బంది విద్యార్థుల అడ్రస్, ఫోన్ నెంబర్ సేకరించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఒకేసారి ఫీజు చెల్లిస్తే 30శాతం వరకు రాయితీ ఇస్తామని, కళాశాలలో పెట్టిన పరీక్షలో మార్కులు ఎక్కువ వస్తే దానికి తగ్గట్టుగా ఫీజు తగ్గిస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మాయ చేయడానికి బంపర్ ఆఫర్లు ప్రకటిస్తున్నారు.

లక్షల్లో ఫీజులు..

తమ కళాశాలలో చేరితే ఇంటర్మీడియట్ సిలబస్‌తో పాటు ఐఐటీ, నీట్, జేఈఈ, మెడిసిన్‌కు లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ కోచింగ్ ఇస్తామంటూ విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు హాస్టల్ వసతి కూడా తామే కల్పిస్తామంటూ అందినకాడికి దోచుకుంటున్నారు. దాదాపు ఒక్కో విద్యార్థి వద్ద ఏడాదికి రూ.50వేల నుంచి రూ.రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. హాస్టల్ ఫీజు కలుపుకుంటే రూ.3లక్షలు దాటుతుందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోండి: డీసీ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సర్కిల్ కార్యాలయంంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే సత్వరమే పరిష్కరించేందుకు అవకాశముందన్నారు. అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మేడే పోస్టర్ ఆవిష్కరణ

షాపూర్‌నగర్‌లోని హమాలీ అడ్డా వద్ద ఆదివారం మేడే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు,జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్ తదితరులు. -(షాపూర్‌నగర్-ఆంధ్రజ్యోతి)



రోడ్ నెంబర్ 5లోని వైజంక్షన్ వద్ద చెట్ల కొమ్మల్లో ఉన్న విద్యుత్ తీగలు

విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలు

పొంచి ఉన్న ముప్పు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపూనగర్‌లో విద్యుత్ తీగలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కాలనీలోని అన్ని రోడ్లలో విద్యుత్ తీగల కింద చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. గాలులు వీచినప్పుడల్లా చెట్ల కొమ్మలు తీగలకు తాకి నిప్పురవ్వలు వస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. భారీ గాలులు వీస్తే మంటలు చెలరేగే ప్రమాదం ఉందని వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రోడ్ నెంబర్ 3లో చెట్లు చాలా ఎత్తుగా పెరగడంతో చిన్నపాటి గాలి వీచినా కొమ్మలు తీగలకు తాకి మంటలు వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కూడా ఇలాంటి పరిస్థితి ఉండటంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి కొందరి ఇళ్లలోని టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఫ్యాన్లు కాలిపోయాయని చెప్పారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని బాపూనగర్ కాలనీవాసులు కోరుతున్నారు.



తీగలను తాకుతున్న కొమ్మలు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అల్లాపూర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి కారణంగా ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ డివిజన్‌లోని మెహ్రాజ్‌నగర్‌కు చెందిన షేక్ ఖాదర్(40) కొంత కాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నాడు. శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులందరూ భోజనం చేస్తుండగా ఖాదర్ విశ్రాంతి తీసుకునేందుకు వేరే గదిలోకి వెళ్లాడు. సాయంత్రం 5 గంటల సమయంలో తల్లి హలీమాబీ ఖాదర్ నిద్రిస్తున్న గదిలోకి వెళ్లి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఓ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఖాదర్ మృతిపై తనకు ఎలాంటి అనుమానం లేదని ఆయన తండ్రి షేక్ పాషా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై ఫిర్యాదు అందుకున్న అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రోడ్లను తవ్వి వదిలేశారు..

- డ్రైనేజీ పైప్‌లైన్లు వేసి నాలుగేళ్లు
- మరమ్మతులు చేపట్టడంపై అధికారుల అలసత్వం
- రాకపోకలకు అవస్థలు పడుతున్న రంగారెడ్డినగర్ డివిజన్ వాసులు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రోడ్లకు మరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లోని రహదారులను డ్రైనేజీ పైప్‌లైన్లు వేసేందుకు అధికారులు తవ్వించారు. ఈ పనులు పూర్తయి నాలుగేళ్లైనా రోడ్లకు మరమ్మతులు చేపట్టలేదు. గుంతలు పడి అధ్వానంగా మారిన అంతర్గత రహదారులపై రాకపోకలు సాగించేందుకు పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు పట్టుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలే..

డివిజన్‌లోని రంగారెడ్డినగర్, ఓం జెండా ప్రధాన రహదారికి ఇరువైలా ఉన్న నాలుగు వీధులు, గాంధీనగర్‌లోని 2,3,4,5,6 వీధుల్లో ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలు దర్శనమిస్తున్నాయి. కొన్నేళ్ల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. రోడ్లు తవ్వి పైప్‌లు వేసే వరకు మాత్రమే తమ పనిలా భావిస్తున్నారు. తవ్విన చోట్ల గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా, ఎలాంటి చొరవ తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డులను బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా స్పందన కరువైందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పర్యటించి, రోడ్ల స్థితిగతులను పరిశీలిస్తే సమస్య తీవ్రత తెలుస్తుందని అంటున్నారు.



గాంధీనగర్‌లో అధ్వానంగా అంతర్గత రోడ్డు



రంగారెడ్డినగర్‌లో సీసీ రోడ్డు ఇలా..

నడిచి కూడా వెళ్లలేకపోతున్నాం..



మా వీధిలోని రోడ్డుపై కనీసం నడిచి వెళ్లలేకపోతున్నాం. వర్షాలు పడితే గుంతల్లో నీరు నిలిచి పెద్ద గోతులుగా తయారవుతున్నాయి. అధికారులు స్పందించి డ్రైనేజీ పైప్‌లైన్ వేసిన ప్రాంతాల్లో సీసీ రోడ్లను వేయాలి.

- బి. నాగరాణి, రంగారెడ్డినగర్

విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు



రహదారిని బాగు చేయాలని అసోసియేషన్ ద్వారా అధికారులకు వినతి పత్రం అందజేశాం. నాలుగేళ్ల క్రితం బస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ వేసిన కాంట్రాక్టర్ గుంతలను సరిగా పూడ్చలేదు. ఇటీవల అడపాతడపా కురుస్తున్న వర్షాలకు ఆ రోడ్డులో నడవలేకపోతున్నాం. అధికారులు గాంధీనగర్‌లోని వీధుల్లో సీసీ రోడ్డులు వేయాలి.

- ఆనంద్, గాంధీనగర్

బీజేపీ బలోపేతానికి పాటుపడాలి

- జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త, నాయకుడు పాటుపడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పి.సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో ఏఎంఆర్ గార్డెన్ ప్రాంగణంలో ఆదివారం బీజేపీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. రాజిరెడ్డి మాట్లాడుతూ, పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేస్తే రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. అనంతరం పహల్గాంలో టెర్రిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమావేశంలో అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్‌రెడి ప్రసంగించారు. కార్యక్రమంలో డివిజన్ మోర్చా నాయకులు శంకర్‌నాయక్, అశోక్, జీవన్‌రెడ్డి, చక్రధర్, నర్సింగరావు, మహేశ్వర్‌రెడ్డి, మధు, మహేందర్, మురళీకృష్ణ, ప్రకాష్ రావులు పాల్గొన్నారు.



ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటిస్తున్న బీజేపీ నాయకులు



వైష్ణవి ఎన్‌క్లేవ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వైష్ణవి ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం కాలనీలోని కమ్యూనిటీహాల్లో జరిగింది. కాలనీ సలహాదారులు కృష్ణమూర్తిగౌడ్, చంద్రశేఖర్, కాలనీ వాసులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఆర్.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్, బాలకృష్ణ, జాయింట్ సెక్రటరీగా నాగరాజు, శ్రీనివాస్‌లతో పాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఉగ్రదాడిలో అమరులకు సీపీఐ నివాళి

జీడిమెట్ల, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, దాడిలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా సభల్లో మైకుల ముందు గట్టిగా మాట్లాడం కాకుండా చేతల్లో చూపించాలని నాయకులు హరినాథ్, ప్రవీన్, రాములు, వెంకటేష్ డిమాండ్ చేశారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



మహాదేవపురం కాలనీలోని షిరిడీ సాయినాథుని ఆలయం

ఆధ్యాత్మికత, ప్రశాంతతకు నెలవు

షిరిడీసాయి మందిరం

30న మహాదేవపురం కాలనీ బాబా ఆలయ వార్షికోత్సవం



గాజులరామారం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం కాలనీలోని షిరిడీ సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవాన్ని అక్షయ తృతీయ సందర్భంగా ఈనెల 30న ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.

- 7 వేల గజాల సువిశాల ఆవరణలో మహాగణపతి, దత్తాత్రేయ, మహాశివలింగం మందిరాలతో కలిపి నిర్మించిన షిరిడీ సాయిబాబా ఆలయాన్ని 2012లో ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. భక్తులకు ఆధ్యాత్మికను, ప్రశాంతతను అందించే మందిరంగా మహాదేవపురం కాలనీలోని షిరిడీ సాయినాథుని ఆలయం ఖ్యాతి గాంచింది.
- ఆలయంలో రోజూ ఉదయం అభిషేకాలు, మధ్యాహ్నం, సాయంత్రం సాయిబాబాకు హారతి ఇస్తుంటారు. ప్రతీ గురువారం ఆలయంలో సుమారు 15 వందల మందికి అన్న ప్రసాదం అందిస్తారు. ఆలయానికి వచ్చే భక్తులు ఇచ్చే విరాళాలతో ఆలయ కమిటీ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.
- ప్రతీ సంవత్సరం ఆలయంలో ఉగాది, శ్రీరామనవమి, మహాశివరాత్రి, గురుపౌర్ణమి పండుగలతో పాటు అక్షయ తృతీయనాడు ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ వేడుకలకు సుమారు 5 నుంచి 10 వేల మంది వరకు భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.
- ఆలయ ప్రరిసర ప్రాంతంలో సువిశాలమైన చెట్లు, గోశాల ఉన్నాయి. ఆలయానికి వచ్చే భక్తులు ఈచెట్ల నీడలో సేద తీరుతూ గోవులను పూజిస్తుంటారు.



రాఘవేంద్రకాలనీలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు



పార్టీ జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్, రవికిరణ్, బాలాజీనాయక్

రజతోత్సవ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల ఆధ్వర్యంలో వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివెళ్లారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో పార్టీల జెండాలను ఆవిష్కరించిన అనంతరం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లారు.

యాదాద్రీశుడికి పూజలు...

రజతోత్సవ సభకు తరలివెళ్లే క్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సభా ప్రాంగణానికి తరలివెళ్లారు.



గండిమైసమ్మ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

పార్కు కబ్జా అవుతున్నా పట్టించుకోరా?

- సూరారం కాలనీలో ప్రహరీ కూల్చివేత
- పార్కు స్థలంలోని దారి ఏర్పాటు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- పార్కు స్థలాన్ని పరిరక్షించాలని డీసీకి ఫిర్యాదు చేసిన స్థానికులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పార్కు ప్రహరీని, గేటును కూల్చివేసి.. పార్కులోని మొక్కలను నాశనం చేసినా పట్టించుకోరా అంటూ స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు.



పార్కును రక్షించాలని డీసీ నర్సింహను కోరుతున్న స్థానికులు

బాధ్యులపై చర్యలు తీసుకొని పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని అధికారులను కోరుతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ లాస్ట్ బస్టాండ్ సమీపంలో సర్వే నెంబర్ 107లో 300 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. జీహెచ్ఎంసీ అధికారులు ఆ స్థలంలో మొక్కలను నాటి చుట్టూ ప్రహరీ నిర్మించి గేటును ఏర్పాటు చేశారు. ఆ పార్కును స్థానికులు నందనం వనం పార్కు, సుభాష్‌చంద్రబోస్ పార్కుగా పిలుచుకుంటున్నారు.

ప్రహరీని కూల్చివేసి..

ఇలా ఉండగా, ఈనెల మొదటి వారంలో పార్కు తమ ఇంటి ముందు ఉండటంతో కొందరు ప్రహరీని తొలగించి, పార్కులోంచి వెళ్లేలా మార్గం చేసుకున్నారని, కాలక్రమేణా వారు పార్కు స్థలాన్ని కబ్జా చేసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కులో ఇటీవల పోకిరీలు గొడవ చేస్తున్నారని మహిళలు చెప్పడంతో కొందరు వెళ్లి చూడగా ప్రహరీ మొత్తం కూల్చివేసి, మొక్కలను పాడుచేసి ఉంది. ఇదే విషయంపై వారు ఈనెల 8వ తేదీన జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. నేటికీ అధికారులు నిందితులను గుర్తించకపోవడంతో స్థానికులు ఎన్ఎస్ఆర్ రాజు, రవి, డానియల్, ప్రసాద్, ఆశీర్వాదం తదితరులు శనివారం ఉప కమిషనర్ నర్సింహను కలిసి ఫిర్యాదు చేశారు. స్థానికుల అవసరార్థం ఏర్పాటు చేసిన పార్కును అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.



పార్కు ప్రహరీ, గేటును కూల్చిన దృశ్యం

అధికారులు పట్టించుకోవడంలేదు



సూరారం కాలనీలోని తమ ప్రాంతంలో ఉన్న ఒక్కగానొక్క పార్కును ఆక్రమించే ప్ర యత్నం చేస్తున్నారు. ఈనెల 8న ఫిర్యాదు చేశాం. నేటికీ ఆ ప్రాంతాన్ని అధికారులు సందర్శించకపోగా, కొందరు ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది అది ఓపెన్ ప్లాట్‌గా చెప్తున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రహరీని కూల్చిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి. పార్కును ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

- ఎన్ఎస్ఆర్ రాజు, స్థానికుడు

చర్యలు తీసుకుంటాం

సూరారం కాలనీలోని పార్కు చుట్టూ జీహెచ్ఎంసీ నిధులతో ప్రహరీని నిర్మించిన విషయం వాస్తవమే. ప్రహరీని కూల్చినవారిపై చర్యలు తీసుకుంటాం. త్వరలోనే ఆ పార్కును ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

- నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ

300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు



వాహనదారుడికి మద్యం పరీక్ష నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వారం క్రమం తప్పకుండా ఎంపిక చేసిన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేస్తున్నారు. శనివారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఏకంగా 300 మందిపై కేసులు నమోదయ్యాయి. 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 35 మంది, ఆర్‌సీ పురం పీఎస్ పరిధిలో 21, అల్వాల్ పీఎస్ పరిధిలో 30, షాద్‌నగర్ పీఎస్ పరిధిలో 31, మేడ్చల్ పీఎస్ పరిధిలో 27, జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 25, శంషాబాద్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 23 మంది చొప్పున మొత్తం 300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇందులో 231 ద్విచక్రవాహనాలు, 8 త్రీవీలర్, 58 ఫోర్ వీలర్‌వాహనాలు, 3 భారీ వాహనాలు ఉన్నాయని, కేసు నమోదు చేసిన వారందరినీ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే పదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని పోలీసులు హెచ్చరించారు.


వార్షికోత్సవంలో భాగంగా యోగా చేస్తున్న సిబ్బంది

యోగా.. భలేగా..!

హైదర్‌నగర్, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): నిర్మల్ సదన్ జ్యోతి మందిర్ యోగా కేంద్రం 10వ వార్షికోత్సవం ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎంఎల్ఎన్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగా సదన్ ఫౌండర్ నరేంద్ర బంధు హాజరైన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగాసనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యోగా కేంద్రం నిర్వాహకులు చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన తుల్జాభవాని అమ్మవారు

తుల్జాభవాని ఆలయంలో అమావాస్య పూజలు

చందానగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): తుల్జాభవాని ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ తదితర కార్యక్రమాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు ప్రజావాణి

చందానగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్-21 కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన సూచించారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కాలనీవాసులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చందానగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హుడాకాలనీ ఫేజ్-2 కమ్యూనిటీ హాల్‌లో ఉతచి వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కంటి, పంటి, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ తదితర పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ.. వ్యాయామం, యోగా, ధ్యానం, నడక, ఆటలు వంటి వాటితో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. తాజా కురగాయలు, సీజనల్ ఫ్రూట్స్ పాలు, చేపలు, గుడ్లు, తృణ ధాన్యాలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉరిటి వెంకట్రావు, డాక్టర్లు నవీన్, శిరీష్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజయ్య, రమణారెడ్డి, సిద్దిరాములు, రామరాజు, విద్యాసాగర్, రామిరెడ్డి పాల్గొన్నారు.

గౌలిదొడ్డిలో..

రాయదుర్గం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలో రాహుల్ ఛాతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అల్లాపూర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి కారణంగా ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ డివిజన్‌లోని మెహ్రాజ్‌నగర్‌కు చెందిన షేక్ ఖాదర్(40) కొంత కాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నాడు. శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులందరూ భోజనం చేస్తుండగా ఖాదర్ విశ్రాంతి తీసుకునేందుకు వేరే గదిలోకి వెళ్లాడు. సాయంత్రం 5 గంటల సమయంలో తల్లి హలీమాబీ ఖాదర్ నిద్రిస్తున్న గదిలోకి వెళ్లి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఓ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఖాదర్ మృతిపై తనకు ఎలాంటి అనుమానం లేదని ఆయన తండ్రి షేక్ పాషా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై ఫిర్యాదు అందుకున్న అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వావ్.. థీమ్ పార్క్

ఎంఐజీకాలనీలో మనస్సు పులకించేలా నిర్మాణం

- ఆయుష్షు పెంచే ఔషధ మొక్కలు
- చిన్నారులను ఆకట్టుకునే భారీ బొమ్మలు
- యువత కోసం ఓపెన్ జిమ్ సౌకర్యం

ఖైల్‌కాలనీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణం, హరితవనాలు, రంగురంగుల పూలమొక్కలు, ఆయుష్షు పెంచే ఔషధ మొక్కలు, చిన్నారులను ఆకట్టుకునే బొమ్మలు.. భెల్ ఎంఐజీకాలనీ థీమ్ పార్కులో ఎటుచూసినా కనిపించే సుందరమైన దృశ్యాలు ఇవి. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని భారతీనగర్ డివిజన్ భెల్ ఎంఐజీకాలనీ ఫేజ్-1లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన థీమ్ పార్కు ప్రకృతి ప్రేమికులకు వరంగా మారింది. నియోజకవర్గంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన ఎంఐజీకాలనీలో విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కు కాలనీవాసులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి రెండేళ్ల క్రితం పనులను ప్రారంభించి పూర్తి చేశారు. వాకర్స్ కోసం నడక మార్గం, పచ్చనిబయళ్ల మధ్య సేద తీరేందుకు బెంచీలను ఏర్పాటు చేశారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి



ప్రజల సహకారంతోనే డివిజన్‌లో అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తి చేశామని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి తెలిపారు. కాలనీవాసులకు ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. ముఖ్యంగా ఇంటింటికీ తాగునీరు, నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం, రోడ్ల ఏర్పాటుతో పాటు పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే థీమ్ పార్కు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.


పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

ఆకట్టుకుంటున్న ఆడిటోరియం

చిన్నపాటి వేడుకలు, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా పార్కులో పచ్చటి కార్పెట్ గ్రాస్‌తో పరుచుకున్న తిన్నెలను ఏర్పాటు చేశారు. వాటి మీద కూర్చుని కార్యక్రమాలు తిలకించే విధంగా మినీ వేదిక నిర్మించారు. రంగురంగుల పక్షుల చిత్రాలు, అర్ధ చంద్రాకారంతో నిర్మించిన ఓపెన్ ఆడిటోరియం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఒకేసారి మూడు వందల మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాటు చేశారు. పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్కులో వివిధ రకాల ఔషధ మొక్కలు, పూల మొక్కలను నాటి వాటి సంరక్షణ కోసం చుట్టూ కంచెలను ఏర్పాటు చేశారు. పచ్చని చెట్ల మధ్య ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించారు. యాంత్రిక జీవనంతో విసుకుచెందిన ప్రజల మనస్సు పులకరింపచేసే ప్రకృతి అందాలు ఈ పార్కు సొంతం. అడుగుపెట్టగానే మానసిన ప్రశాంతత లభించే విధంగా థీమ్ పార్కును తీర్చిదిద్దారు.


మినీ ఓపెన్ ఆడిటోరియం



ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ చిన్నారులను ఆకట్టుకుంటున్న భారీ బొమ్మలు, పచ్చని ప్రాంగణం

కశ్మీర్ ఉగ్రదాడిపై నిరసనల వెల్లువ


వివేకానందనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, స్థానికులు


ఉగ్రదాడిని ఖండిస్తూ లింగంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వివేకానందనగర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.

లింగంపల్లిలో..

చందానగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ లింగంపల్లిలో వ్యాపారులు ర్యాలీ నిర్వహించారు. ఇందులో దుకాణాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి ప్రారంభమై ర్యాలీ లింగంపల్లిలోని పలు రహదారుల్లో సాగింది. ఉగ్రవాదం నశించాలి అంటూ నినదిస్తూ ప్లకార్డులు చేపట్టి పోచమ్మ ఆలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారి మనీష్ మాట్లాడుతూ.. కశ్మీర్ అందాలను తిలకించేందుకు వెళ్లిన పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైన చర్య అన్నారు. ఈ దారుణానికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గోయల్, రిషిరాజ్, మహేష్, తివారీ, నిరాజ్ అగర్వాల్ పాల్గొన్నారు.


కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న వర్టెక్స్ ప్రైమ్ నివాసితులు

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు హైదర్‌నగర్ వర్టెక్స్ ప్రైమ్ నివాసితులు సంతాపం తెలిపారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని వారు కోరారు. వర్టెక్స్ ప్రైమ్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నూక కిషోర్ పాల్గొన్నారు.


వాహనదారుడికి మద్యం పరీక్ష నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్

300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వారం క్రమం తప్పకుండా ఎంపిక చేసిన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేస్తున్నారు. శనివారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఏకంగా 300 మందిపై కేసులు నమోదయ్యాయి. 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 35 మంది, ఆర్‌సీ పురం పీఎస్ పరిధిలో 21, అల్వాల్ పీఎస్ పరిధిలో 30, షాద్‌నగర్ పీఎస్ పరిధిలో 31, మేడ్చల్ పీఎస్ పరిధిలో 27, జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 25, శంషాబాద్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 23 మంది చొప్పున మొత్తం 300 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇందులో 231 ద్విచక్రవాహనాలు, 8 త్రీవీలర్, 58 ఫోర్ వీలర్‌వాహనాలు, 3 భారీ వాహనాలు ఉన్నాయని, కేసు నమోదు చేసిన వారందరినీ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే పదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని పోలీసులు హెచ్చరించారు.


మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ నేతలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ప్రధాని మోదీ మన్‌కీబాత్ ద్వారా ఇచ్చిన సందేశాన్ని బీజేపీ శ్రేణులు ఆదివారం వీక్షించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ బలమైన సందేశం ఇచ్చారని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, అర్చనపల్లి సూర్యారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేశ్, బీజేపీ నాయకులు పాపారావు, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, శంకర్‌రెడ్డి, కృష్ణప్రియ, ఫణీంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో 'డిజైన్‌తాన్'

రాయదుర్గం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని కర్విష్ట డిజైనర్స్ క్రియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం డిజైన్‌తాన్ కార్యక్రమం నిర్వహించారు. నగరంలో మొదటిసారిగా 12 గంటల పాటు జరిగిన ఈవెంట్‌లో యూఐ, యూఎక్స్ డిజైన్, గ్రాఫిక్ డిజైనర్లు, క్రియేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు అర్జున్ వినయ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అతిపెద్ద డిజైన్ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది డిజైనర్లు, క్రియేటర్లను ఒకే వేదిక పైకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు, డిజైనర్లు, కంటెంట్ క్రియేటర్లు పాల్గొని సందడి చేశారు.


డిజైన్‌తాన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు


భారతీనగర్‌లో పార్టీ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


మసీదుబండ నుంచి వరంగల్ వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గులాబీ వేడుకకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

గచ్చిబౌలి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో జరుగుతున్న సభకు శేరిలింగంపల్లి నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శేరిలింగంపల్లి డివిజన్ నాయకుడు రవియాదవ్ ఆధ్వర్యంలో మసీదుబండలోని ఆయన కార్యాలయం నుంచి బస్సుల్లో వెళ్లారు. రవియాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తైనా వాటిని అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. పాపిరెడ్డి కాలనీ, లింగంపల్లి, తారానగర్, గోపీనగర్, నెహ్రూనగర్, ఆదర్శనగర్, దూబే కాలనీ, మసీదుబండ, గచ్చిబౌలి, శ్రీరాంనగర్ నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వరంగల్ తరలివెళ్లారు.

సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో..

ఖైల్‌కాలనీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం పార్టీ శ్రేణులు ర్యాలీగా వరంగల్ బయలుదేరి వెళ్లారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీ, విద్యుత్ నగర్, ఎల్ఐజీ కాలనీ, హెచ్ఐజీ, అన్నమయ్య ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు.


కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సభకు తరలివెళ్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


ఆల్విన్‌కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో కేసీఆర్ పేరు ఆకృతిలో నిలబడిన బీఆర్ఎస్ శ్రేణులు


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్


చెక్కులు పంపిణీ చేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గచ్చిబౌలి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గానికి చెందిన సుమారు 20 మంది లబ్ధిదారులకు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు రూ.6.5 లక్షల విలువైన చెక్కులను అందజేశామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారని, అలాంటి నాయకుడిని ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి రమేష్ ఆధ్వర్యంలో..

హైదర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లకు చెందిన 17 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదివారం పంపిణీ చేశారు. సుమారు రూ.7.20 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఆయన.. సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా మారిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మేకల రమేష్, గోవింద్‌గౌడ్, వాసు, మల్లేశ్‌యాదవ్, రాజుయాదవ్, రమణ, నరేందర్ పాల్గొన్నారు.